# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సీఆర్డీఏ)

**కమిషనర్ కార్యాలయము**
5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం
అమరావతి – 522237

**ప్రచురణార్థము**
**తేదీ:** 10.02.2026

రాజధాని అమరావతిలో నాబార్డ్ బృందం పర్యటన- పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన నాబార్డ్ బృందం

ప్రజారాజధాని అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించేందుకు నాబార్డ్(NABARD) ప్రతినిధుల బృందం 2026 ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం రాయపూడిలోని APCRDA ప్రాజెక్ట్ కార్యాలయానికి చేరుకుంది. నాబార్డ్ బృందంలో ముంబై ప్రధాన కార్యాలయానికి చెందిన చీఫ్ జనరల్ మేనేజర్ డా. కె. ఇంకార్సల్, విజయవాడలోని ప్రాంతీయ కార్యాలయానికి చెందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ సి.ఆర్. అబువరాజన్, ముంబై హెడ్ ఆఫీస్‌కు చెందిన అసిస్టెంట్ మేనేజర్ కార్తిక్, విజయవాడ ప్రాంతీయ కార్యాలయానికి చెందిన అసిస్టెంట్ మేనేజర్ కె.గణేశ్‌కుమార్ ఉన్నారు. బృందంలోని సభ్యులు కమిషనర్ కె.కన్న బాబు ఐ.ఏ.ఎస్ గారిని కమిషనర్ చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని కమిషనర్ గారు, నాబార్డ్ బృందంలోని సభ్యులతో చర్చించారు.

అనంతరం నాబార్డ్ బృందం, చేపట్టిన అమరావతి పర్యటనలో భాగంగా ఎల్‌పీఎస్ జోన్–7, ఎన్–10 రోడ్డు పనులను పరిశీలించింది. రాజధానికి భూములిచ్చిన రైతులకిచ్చిన రిటర్నబుల్ ప్లాట్లు ఉన్న ల్యాండ్ పూలింగ్ స్కీమ్ లే అవుట్లలో జరుగుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులు, రహదారి నిర్మాణ పనుల పురోగతిని APCRDA, ADCL అధికారులు నాబార్డ్ బృందానికి వివరించారు.
ఈ పర్యటనలో APCRDA ఫైనాన్స్ & అకౌంట్స్ విభాగ గ్రూప్ డైరెక్టర్ కె. పాలేశ్వరరావు గారు, ఎకనోమెట్రీషియన్ పి. నరేష్ కుమార్ గారు, CRDA ఇంజినీరింగ్ విభాగాల అధికారులు, సంబంధిత ప్రాజెక్టుల ఇంజినీరింగ్ బృందాలు, అలాగే అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్(ADCL) ఇంజినీరింగ్ బృందాలు పాల్గొన్నాయి.

రాజధాని అమరావతిలో APCRDA, ADCL అధికారుల సమన్వయంతో అమలవుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులు సక్రమంగా, ప్రణాళికాబద్ధంగా సాగుతున్నాయని నాబార్డ్ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా రహదారులు, LPS లే అవుట్లలో జరుగుతున్న అభివృద్ధి పనులు రాజధాని దీర్ఘకాలిక అవసరాలకు అనుగుణంగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే రాజధాని అమరావతిలో నిర్మించనున్న నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయ సైట్‌ను సైతం ఆ సంస్థ ప్రతినిధులు సందర్శించారు.

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సీఆర్డీఏ**

# Andhra Pradesh Capital Region Development Authority (APCRDA),

**Office of the Commissioner,**
5th Floor, Rayapudi Post, Thullur Mandal, Amaravati – 52223


**Press Release**
Date: 10.02.2026

**NABARD team visits Amaravati Capital region, expresses satisfaction over progress of works**

A delegation from the National Bank for Agriculture and Rural Development (NABARD) visited the APCRDA Project Office at Rayapudi on the morning of 10th February 2026 to review the progress of development works being undertaken in the people's capital, Amaravati. The NABARD team comprised Dr. K. Inkarasal, Chief General Manager from the Mumbai Head Office; Mr. C. R. Abuvarajan, Deputy General Manager from the Vijayawada Regional Office; Mr. Karthik, Assistant Manager from the Mumbai Head Office; and Mr. K. Ganesh Kumar, Assistant Manager from the Vijayawada Regional Office. The delegation met the Commissioner, Sri K. Kannababu, IAS, at the Commissioner's Chamber, where detailed discussions were held on the status and progress of construction and infrastructure development works in Amaravati.

As part of their visit, the NABARD team inspected the ongoing works in LPS Zone–7 and N–10 Road. Officials from APCRDA and Amaravati Development Corporation Limited (ADCL) explained the progress of infrastructure development and road construction works being carried out in the Land Pooling Scheme (LPS) layouts, where returnable plots have been allotted to land-contributing farmers.

The visit was attended by Sri K. Paleswara Rao, Group Director (Finance & Accounts), APCRDA; Sri P. Naresh Kumar, Econometrician; engineering officials from APCRDA; concerned project engineering teams; and engineering teams from ADCL.

The NABARD representatives expressed their satisfaction over the systematic and well-planned execution of infrastructure development works in Amaravati, being implemented through coordinated efforts of APCRDA and ADCL. They specifically noted that the development works in roads and LPS layouts are aligned with the long-term requirements of the capital city. The delegation also visited the site earmarked for the proposed NABARD Regional Office building in Amaravati.

**Commissioner's Office,**
**APCRDA**

ఆంధ్రప్రభ

# అమరావతిలో నాబార్డు ప్రతినిధి బృందం

- అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా
- ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన

**అమరావతి, ఆంధ్రప్రభ ప్రతినిధి:** రాజధాని అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై నాబార్డ్ ప్రతినిధుల బృందం సమీక్షించింది. నాబార్డ్ బృందంలో ముంబై ప్రధాన కార్యాలయానికి చెందిన చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ కే ఇంకార్సల్, విజయవాడ ప్రాంతీయ కార్యాలయానికి చెందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ సీఆర్ అబువరాజన్, ముంబై హెడ్ ఆఫీస్‌కు చెందిన అసిస్టెంట్ మేనేజర్ కార్తిక్, ప్రాంతీయ కార్యాలయ అసిస్టెంట్ మేనేజర్ కే గణేశ్‌కుమార్ బృందంలోని సభ్యులు రాయపూడి సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ కే కన్నబాబును కలిశారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణ



పనుల పురోగతిని కమిషనర్, నాబార్డ్ బృందంలోని సభ్యులతో చర్చించారు. అనంతరం నాబార్డ్ బృందం అమరావతి పర్యటనలో భాగంగా ఎల్‌పీఎస్ జోన్-7, ఎన్-10 రోడ్డు పనులను పరిశీలించింది. రాజధానికి భూములిచ్చిన రైతులకిచ్చిన రిటర్నబుల్ ప్లాట్లు ఉన్న ల్యాండ్ పూలింగ్ స్కీమ్ లే అవుట్లలో జరుగుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులు, రహదారి నిర్మాణ పనుల పురోగతిని సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులు నాబార్డ్ బృందానికి వివరించారు. సీఆర్డీఏ ఫైనాన్స్ అకౌంట్స్ విభాగ గ్రూప్ డైరెక్టర్ కే పాలేశ్వరరావు, ఎకనోమెట్రీషియన్ పీ నరేష్ కుమార్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు, సంబంధిత ప్రాజెక్టుల ఇంజినీరింగ్ బృందాలు, అలాగే అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు నాబార్డు బృందంతో చర్చించారు. రాజధాని అమరావతిలో అధికారుల సమన్వయంతో అమలవుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులు సక్రమంగా, ప్రణాళికాబద్ధంగా సాగుతున్నాయని నాబార్డ్ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా రహదారులు, ఎల్‌పీఎస్ లే అవుట్లలో జరుగుతున్న అభివృద్ధి పనులు రాజధాని దీర్ఘకాలిక అవసరాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. రాజధాని అమరావతిలో నిర్మించనున్న నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయ సైట్‌ను ఆ సంస్థ ప్రతినిధులు సందర్శించారు.